కలెక్టర్ స్నేహా శబరీష్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీజీవోలు

కొత్త కలెక్టర్‌ను కలిసిన టీజీవో, టీఎన్జీవోస్

హనుమకొండ, జూన్ 16: కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన స్నేహా శబరీష్‌ను సోమవారం కలెక్టరేట్‌లోని చాంబర్‌లో జిల్లా టీజీవోలు, టీఎన్జీలు మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమనేని జగన్‌మోహన్ రావు ఆధ్వర్యంలో టీజీవోలు, హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవోలు కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీజీవో హనుమకొండ జిల్లా కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్‌కుమార్, కోశాధికారి రాజేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు కోలా రాజేష్ కుమార్, అస్నాల శ్రీనివాస్, డీసీవో సంజీవరెడ్డి, కాజీపేట తహసీల్దార్ బావుసింగ్, జిల్లా నాయకులు మాధవరెడ్డి, శ్రీనివాస్‌రావు, డాక్టర్ విక్రమ్, సంతోష్, వినోద్, డాక్టర్ వినయ్, వాసం శ్రీనివాస్ ఉన్నారు. టీఎన్జీవోల జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షుడు పుల్లూరు వేణుగోపాల్, కేంద్ర సంఘ నేతలు రాము నాయక్, పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుస్సేన్, గోవర్ధన్ జిల్లా టీఎన్జీవో నేతలు సురేష్, శ్రీనివాస్, రాజీవ్, ప్రణయ్, పృథ్వీ, మెహబూబ్, అజీమ్, రమేశ్, ఫాతిమా, సురేఖ, నాగరాణి గ్రేస్, చైతన్య, రవళిక, నిఖిల్, సుధాకర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న టీఎన్జీవోలు

కలెక్టర్‌కు ఎంపీడీవోల శుభాకాంక్షలు

పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్పీ సీఈవో, ఎంపీడీవో సంఘం నేతలు

కొత్త కలెక్టర్ స్నేహా శబరీష్‌ను ఎంపీడీవోల సంఘం నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం కలెక్టరేట్‌లో జడ్పీ సీఈవో ఎన్ విద్యాలత ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అధ్యక్షుడు పెద్ది ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆత్మకూరు ఎంపీడీఓ మొగుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి ఎల్కతుర్తి ఎంపీడీఓ నందం విజయకుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వేలేరు ఎంపీడీఓ రామడుగు లక్ష్మీప్రసన్న, కార్యవర్గ సభ్యులు ధర్మసాగర్ ఎంపీడీఓ కే అనిల్‌కుమార్, కమలాపూర్ ఎంపీడీఓ గుండెబాబు, శాయంపేట ఎంపీడీఓ ఫణిచంద్ర, నడికుడ ఎంపీడీఓ గజ్జెల విమల, మహానగర పాలక సంస్థ వరంగల్ ఉప కమిషనర్ గొడిశాల రవీందర్, ఐనవోలు ఇన్‌చార్జి ఎంపీడీఓ రఘుపతిరెడ్డి, హసన్‌పర్తి ఇన్‌చార్జి ఎంపీడీఓ కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

WANTED CHEMISTRY FACULTY
A reputed English Medium High School in HANUMAKONDA requires **CHEMISTRY FACULTY** to deal IIT Foundation from 6th to 10th Classes.
Interested and Experienced Candidates may Contact Immediately. ★ Attractive Salary
Cell: 9989734513

సమస్యలతో వచ్చాం.. పరిష్కరించండి

- గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు బాధితుల మొర
- అర్జీలు స్వీకరించిన కలెక్టర్ స్నేహా శబరీష్

ప్రజల సమస్యలు వింటున్న కలెక్టర్ స్నేహా శబరీష్

హనుమకొండ, జూన్ 16: సమస్యలతో వచ్చాం.. పరిష్కరించాలని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో కలెక్టర్ స్నేహా శబరీష్‌కు ప్రజలు మొర పెట్టుకున్నారు. బాధితుల సమస్యలు విన్న కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులకు పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వివిధ సమస్యలపై మొత్తం 145 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో తహసీల్దార్ కార్యాలయాలకు సంబంధించి 30, హౌసింగ్ 21, హనుమకొండ ఆర్‌డీవో 13, పరకాల ఆర్‌డీవో 7, జీడబ్ల్యూఎంసీ 17, అన్ని ఎంపీడీవోల ఆఫీసులకు 7, డీఆర్‌డీవో 6, పోలీస్ కమిషనరేట్ 6, డీఈవో 4, డీపీవో ఆఫీస్ 4తోపాటు మిగతావి ఇతర శాఖలకు చెందినవి ఉన్నాయి. మడికొండ – రాంపూర్ మధ్య ఉన్న డంప్ యార్డ్ సమస్యను పరిష్కరించాలని ఎర్రగట్టు స్వామి, బొల్లికొండ వినోద్, పొనగంటి వెంకట్రామ్, మోడెం లావణ్య, బొల్లికొండ రాజయ్య, బొమ్మిశెట్టి వేణు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మెరిడియన్ స్కూల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, నాయకుడు పోలబోయిన రాజు, ఏఐఎస్‌బీ రాష్ట్ర కన్వీనర్ హకీం నవీద్, జిల్లా కార్యదర్శి ఎండీ రోహిత్ ఫిర్యాదు చేశారు. అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవీ గణేశ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్‌రమేశ్, డాక్టర్ కే నారాయణ, సీపీఓ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

మార్క్ చూపిన కలెక్టర్

కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కార్యక్రమంలో కొత్త కలెక్టర్ స్నేహాశబరీష్ తన మార్క్ చూపారు. హాజరు రిజిస్టర్ ఎక్కడా ? అని అడిగి తెప్పించుకొని తనిఖీ చేశారు. గ్రీవెన్స్ సెల్‌కు హాజరుకాని కొన్ని శాఖల అధికారులపై అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డిని ఆరా తీశారు. అధికారులందరూ తప్పకుండా రావాల్సిందేనని ఆదేశించారు. గ్రీవెన్స్‌లో వచ్చే దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలని, వచ్చే సోమవారం ఈ రోజు వచ్చిన దరఖాస్తులపై సమీక్షిస్తానని స్పష్టం చేశారు. భూ సమస్యలపై వచ్చే ప్రజలు గ్రామాల్లో ప్రస్తుతం జరుగుతున్న రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తు చేసుకుంటే సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని సూచించారు.

గ్రీవెన్స్ వినతులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గ్రేటర్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

వరంగల్, జూన్ 16: గ్రీవెన్స్ సెల్‌లో ప్రజలు ఇచ్చిన వినతులు, ఫిర్యాదులపై ప్రత్యేకంగా శ్రద్ధ చూపి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కార్పొరేషన్‌లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆమె గ్రీవెన్స్ సెల్ కార్యక్రమం నిర్వహించారు. పలు డివిజన్ల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఏషియన్ మాల్ వెనుక ఉన్న దేవిక ఆస్పత్రి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి నిర్మించారని, పలుమార్లు గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడంలేదని, వెంటనే ఆ భూమి సర్వే చేసి ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని స్థానిక కార్పొరేటర్ రావుల కోమల వినతిపత్రం అందజేశారు. ఎర్రగట్టు గుట్ట జంక్షన్‌లో బస్ షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కార్పొరేషన్ ఆధ్వర్యంలో బస్ షెల్టర్లు నిర్మించాలని నారాయణ నగర్ వేల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు విన్నవించారు. 54వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేస్–1ఏ కాలనీ నుంచి పెగడపల్లి వెళ్లే రహదారిని ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని, తగిన చర్యలు తీసుకొని ప్రజా అవసరాల కోసం రహదారి పునరుద్ధరించాలని కాలనీవాసులు కమిషనర్‌ను కోరారు. 41వ డివిజన్ ఫోర్ట్ గండి రోడ్డులోని అంబేద్కర్ వీధిలో విద్యుత్ స్తంభాలు లేక ఇబ్బందులు పడుతున్నామని, వీధి స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు వినతిపత్రం అందజేశారు. 29వ డివిజన్ రామన్నపేటలో సెల్ టవర్ ఏర్పాటును నిలిపివేయాలని స్థానికులు ఫిర్యాదు చేశారు. కమిషనర్ మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలు, ఆక్రమణల ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ గ్రీవెన్స్‌లో 111 వినతులు వచ్చాయి. టౌన్‌ప్లానింగ్ 58, ఇంజినీరింగ్ 26, ప్రజారోగ్య 9, పన్నులు 9, తాగునీటి సరఫరా 5, ఎల్అక్ట్రికల్ 2, హార్టికల్చర్ విభాగానికి 2 వినతులు వచ్చాయి. అదనపు కమిషనర్ జోనా, సీఎంహెచ్‌వో రాజారెడ్డి, ఇన్‌చార్జి సిటీప్లానర్ రవీందర్ రాడేకర్ పాల్గొన్నారు.

మెరిడియన్ స్కూల్‌కు మళ్లీ తాళం

హనుమకొండ చౌరస్తా, జూన్ 16: సీజ్ చేసిన ప్రైవేట్ మెరిడియన్ స్కూల్‌ను ఓపెన్ చేసి యథేచ్ఛగా అడ్మిషన్లు కొనసాగిస్తుండగా, ఈ విషయం తెలిసిన జిల్లా విద్యాశాఖాధికారులు సోమవారం మళ్లీ తాళం వేసి సీజ్ చేశారు. ఎంఈవో నెహ్రూ తెలిపిన వివరాల ప్రకారం.. హనుమకొండ రాంనగర్‌లో నిబంధనలు పాటించకుండా అడ్మిషన్లు తీసుకుంటున్న మెరిడియన్ పాఠశాలకు తాళాలు వేసి సీజ్ చేయగా పాఠశాల యాజమాన్యం ఓపెన్ చేసిశని, ఆదివారాలు అడ్మిషన్లు తీసుకున్నట్లు తెలిపారు. మళ్లీ ఫిర్యాదులు రాగా సోమవారం తాళాలు కొనుక్కొని వచ్చి వేసి సీజ్ చేసినట్లు చెప్పారు. మళ్లీ పాఠశాల తెరిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బీఈడీ కాలేజీ ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్‌కు నోటిఫికేషన్ జారీ

- డిప్యూటేషన్ టీచర్ సొంత పోస్టుకు బదిలీ
- 'నమస్తే తెలంగాణ' ఎఫెక్ట్

హనుమకొండ చౌరస్తా, జూన్ 16: హనుమకొండలోని ప్రభుత్వ ఉపాధ్యాయ విద్యా కళాశాల (బీఈడీ)లో ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్ పోస్టు భర్తీ కోసం ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్ హై ఎట్టకేలకు నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ పోస్టు భర్తీ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తూ సోమవారం ప్రకటన జారీ చేశారు. 'బీఈడీ కాలేజీ గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాల్లో అవకతవకలు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనంపై ఉన్నతాధికారులు స్పందించారు. బీఈడీ కాలేజీలో 14 పోస్టులకు 9 మాత్రమే నోటిఫికేషన్ వేయడంపై, నిబంధనలకు విరుద్ధంగా ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్‌హై కమలాపూర్ గర్ల్స్ జడ్పీహెచ్‌ఎస్‌లో సీనియర్ అసిస్టెంట్(ఎస్ఏ)గా పనిచేస్తున్న నయీంపాషాను డిప్యూటేషన్‌పై బీఈడీ కాలేజీకి తీసుకురావడంపై కలెక్టర్ డీఈవో వాసంతిని విచారణకు ఆదేశించారు. రెండు రోజులు సెలవు తర్వాత సోమవారం విచారణ చేసిన డీఈవో డిప్యూటేషన్‌పై తీసుకువచ్చిన నయీంపాషాను సొంత పోస్టింగుకు పంపారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ హడావుడిగా ఆదివారం (15 తేదీ)తో ఇంగ్లిష్ గెస్ట్ లెక్చరర్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తూ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అక్రమాలకు పాల్పడుతున్నారని, విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పలువురు అధ్యాపకులు కోరారు. దీంతో కలెక్టర్ వెంటనే స్పందించి డైట్, బీఈడీ కాలేజీలను చక్కదిద్దాలన్నారు. బీఈడీ, డైట్ కాలేజీల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అబ్దుల్‌హైను వివరణ కోరగా డీఈవో ఆదేశాల మేరకు ఇంగ్లిష్ గెస్ట్‌లెక్చరర్ నియామకానికి నోటిఫికేషన్ ప్రకటించామని, టీచర్ నయీంపాషాను డీఈవో తిరిగి అక్కడికే పంపించారని, తాను ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని చెప్పారు.

హంటర్‌రోడ్‌లోని నారాయణ స్కూల్ సీజ్

హనుమకొండ చౌరస్తా, జూన్ 16: హనుమకొండ హంటర్‌రోడ్‌లో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న నారాయణ స్కూల్‌ను సీజ్ చేశారు. కార్పొరేట్ స్కూల్ నారాయణ పాఠశాల అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్స్, తరగతులు నిర్వహిస్తున్నట్లు ఫిర్యాదులు రావడంతో సీజ్ చేసినట్లు కాజీపేట ఎంఈవో మనోజ్ తెలిపారు. ఎలాంటి పర్మిషన్ లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎంఈవో తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, జూన్ 16: వరంగల్ ములుగు రోడ్డులోని గౌతంనగర్ ప్రాంతంలో మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వరంగల్ టౌన్ ఆపరేషన్ డీఈ ఎస్ మల్లికార్జున్ ఓ ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మంగళవారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్లు సీజ్

ఐనవోలు, జూన్ 16: అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్లను ఐనవోలు పోలీసులు సీజ్ చేశారు. సోమవారం నందనం గ్రామంలోని ఆకేరు వాగులో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లను ఐనవోలు ఎస్సై పస్తం శ్రీను పట్టుకున్నారు. అనంతరం సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

సర్వర్ డౌన్.. నిలిచిన రిజిస్ట్రేషన్లు

హనుమకొండ, జూన్ 16: స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ వరంగల్ ఆర్వో కార్యాలయంలో సోమవారం సర్వర్‌డౌన్ అయ్యింది. దీంతో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ నిలిచింది. మధ్యాహ్నం తర్వాత సర్వర్ పనిచేయడంతో అధికారులు రిజిస్ట్రేషన్లు ప్రారంభించారు. రెండు రోజులు సెలవులు రాగా సోమవారం ఎక్కువ సంఖ్యలో స్లాట్స్ బుక్ అయ్యాయి. దీంతో రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు చేరుకున్న క్రయ, విక్రయదారులు పడిగాపులు పడాల్సి వచ్చింది. ఈ క్రమంలో కొంత ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సోమవారం ఉదయం నుంచే సర్వర్ పనిచేయక రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయని, మధ్యాహ్నం 12గంటల తర్వాత సర్వర్ పనిచేయడంతో రిజిస్ట్రేషన్లు ప్రారంభించినట్లు సబ్ రిజిస్ట్రార్ ఆనంద్ తెలిపారు.

వివాహం చేసుకున్న ఇద్దరు దివ్యాంగులకు ప్రోత్సాహకం

హనుమకొండ చౌరస్తా, జూన్ 16: ఇద్దరు దివ్యాంగులు వివాహం చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకం అందించనున్నట్లు జిల్లా సంక్షేమాధికారి జే జయంతి తెలిపారు. కల్యాణ లక్ష్మీతోపాటు రూ.లక్ష వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసేందుకు ఉత్తర్వులు విడుదలైనట్లు పేర్కొన్నారు. జంటలో ఒకరు దివ్యాంగులు, మరొకరు సాధారణ వ్యక్తి అయితే కల్యాణలక్ష్మితోపాటు ప్రత్యేక ప్రోత్సాహకం రూ.లక్ష గతంలో మంజూరయ్యేవని, ఇక నుంచి వివాహం చేసుకున్న జంటలో ఇద్దరు దివ్యాంగులైనా, ఒకరు దివ్యాంగులు, మరొకరు సకలాంగులైనా ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకం కింద రూ.లక్ష మంజూరు చేస్తుందని తెలిపారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో తెలంగాణ ఈ–పాస్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆత్మకూరులో 'రైతు నేస్తం'

పాల్గొన్న కలెక్టర్ స్నేహా శబరీష్, ఎమ్మెల్యే రేవూరి

ఆత్మకూరు, జూన్ 16: మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం రైతునేస్తం కార్యక్రమం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ స్నేహా శబరీష్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. రైతులతో కలిసి సీఎం సందేశాన్ని వీక్షించారు. డీఏవో రవీందర్ సింగ్, పరకాల ఆర్డీవో నారాయణ, తహసీల్దార్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ పాల్గొన్నారు.

మంగారి రాజేందర్‌కు పురస్కారం

పోచమ్మమైదాన్, జూన్ 16: వరంగల్‌లోని సహృదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఏటా ప్రముఖ కవి, సహస్రావధాని రాళ్లబండి కవితా ప్రసాద్ స్మారకంగా ఇస్తున్న సహృదయానుబంధ పురస్కారానికి ప్రముఖ కవి, రచయిత, ఏపీ జ్యూడిషియల్ అకాడమీ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ మంగారి రాజేందర్‌ను ఎంపిక చేశారు. కరీంనగర్‌కు చెందిన రాజేందర్ వరంగల్‌లో జడ్జిగా పని చేసిన సమయంలో సాహిత్యాభిమానిగా చక్కని కథలు, కవితలు రాశారని నిర్వాహకులు తెలిపారు. హనుమకొండ వడ్డేపల్లిలోని పీఆర్‌రెడ్డి భవన్‌లో ఈ నెల 18న సాయంత్రం 6 గంటలకు జరిగే సభలో ఆయనకు పురస్కారం అందజేయనున్నట్లు సంస్థ అధ్యక్షుడు జి.గిరిజా మనోహర్‌బాబు, వనం లక్ష్మీకాంతరావు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న మెపా సభ్యులు

హనుమకొండ చౌరస్తా, జూన్ 16: హనుమకొండ గుడిబండల్ ప్రాంతానికి చెందిన బైరి సునీత, సుందర్ ముదిరాజ్ దంపతుల చిన్న కుమారుడు బైరి నితిన్‌కుమార్ ఇటీవల మృతిచెందగా కుటుంబానికి ఆర్థికసాయం అందించారు. నాన్నమ్మ బైరి లచ్చమ్మ, తల్లి సునీత అతడిపైనే ఆధారపడి జీవిస్తుండగా వారికి మెపా (ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు పులి రాజేశ్, ఉపాధ్యక్షుడు గోనెల విజేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ ఉద్యోగులు, పెద్దలు రాష్ట్రవ్యాప్తంగా 60 మంది ద్వారా రూ.30వేలు జమ చేసి సోమవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

ముల్కనూరు సహకార సంఘంలో నామినేషన్ల స్వీకరణ

నామినేషన్ వేస్తున్న అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, జూన్ 16: ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘంలో సోమవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మొదలైనట్లు ఎన్నికల అధికారి కోదండ రాములు తెలిపారు. ముల్కనూరు సహకార గ్రామీణ పరపతి సంఘం ప్రధాన కార్యాలయంలో ఆయన విలేకరులతో ఆయన మాట్లాడారు. ముల్కనూరు సహకార సంఘంలో మొత్తం 15 డైరెక్టర్ స్థానాలు ఉండగా 1, 2, 5, 9, 15 డైరెక్టర్ స్థానాలు ఖాళీ అయ్యాయి. నామినేషన్ల స్వీకరణలో 1లో అల్లిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి, దొంగల చిన్న వెంకట్రాజం, 2లో బొల్లంపల్లి కుమారస్వామి, కడారి ఆదాం, 5లో ఘనవేన శ్రీనివాస్, కూన కనకయ్య, 9లో గుర్రాల భాస్కర్‌రెడ్డి, మార్పాటి జయపాల్‌రెడ్డి, బోయినపల్లి రత్నాకర్‌రావు, 15లో కాశిరెడ్డి వసంత, కంకల భాగ్య నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. మంగళవారం నామినేషన్ పత్రాల పరిశీలన ఉంటుందని ఎన్నికల అధికారి కోదండ రాములు వెల్లడించారు.

రాజస్థాన్ యువకుడి ఆత్మహత్య

ఎల్కతుర్తి, జూన్ 16: రాజస్థాన్ యువకుడు రాజేంద్ర కుమార్(25) భార్యపై బెంగతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సోమవారం మండల కేంద్రంలోని గ్రానైట్ ఫ్యాక్టరీలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన మహవీర్ దుకియా అనే వ్యక్తి శ్రీబాలాజీ ట్రేడర్స్ గ్రానైట్ ఫ్యాక్టరీలో టేకేదార్‌గా పనిచేస్తున్నాడు. వరుసకు బావ అయిన రాజేంద్రకుమార్ తన భార్య ఏడు నెలల గర్భవతిగా ఉందని, ఆమె దగ్గర ఉండి చూసుకోలేకపోతున్నానని కలత చెందేవాడని పేర్కొన్నాడు. ఈ క్రమంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు చెప్పారు. తలుపులు తీయకపోవడంతో వెళ్లి చూడగ రేకుల పైపునకు ఉరేసుకుని కనిపించాడని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.

మంత్రి, మేయర్‌ను కలిసిన కమిషనర్

మంత్రిని కలిసి మొక్క అందజేస్తున్న కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్

వరంగల్, జూన్ 16 : గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్‌పాయ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో మంత్రిని కలిసి పూలమొక్క అందజేశారు. అనంతరం కార్పొరేషన్‌లోని చాంబర్‌కు వెళ్లి మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు. అనంతరం వారు కొద్దిసేపు నగర పరిస్థితులపై చర్చించారు. కొత్త కమిషనర్‌కు మంత్రి, మేయర్ శుభాంక్షలు తెలలిపారు.

కమిషనర్‌ను కలిసిన బల్దియా ఉద్యోగ, జేఏసీ ప్రతినిధులు

కమిషనర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బల్దియా ఉద్యోగ జేఏసీ నాయకులు

గ్రేటర్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన చాహత్ బాజ్‌పాయ్‌ను బల్దియా ఉద్యోగ, కార్మిక జేఏసీ ప్రతినిధులు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ కార్యాలయంలోని చాంబర్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బల్దియా జేఏసీ అధ్యక్షుడు బొట్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడు ధర్మరాజు, వర్కింగ్ ప్రసిడెంట్ రాజారపు భాస్కర్, ప్రధాన కార్యదర్శి బాకం సంతోష్‌కుమార్, కోశాధికారి సజ్జన్‌రాజ్, కార్యదర్శి బాలునాయక్, కార్యవర్గ సభ్యులు మోరె రమేశ్, దయాకర్, రఘు, గట్టయ్య యాదవ్, సత్యనారాయణ పాల్గొన్నారు. కాగా, కొత్త కమిషనర్‌ను ఏఐటీయూసీ నాయకులు కూడా కలిసి పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఏఐటీయుసీ నాయకులు రాజేష్‌ఖన్నా, ఎస్‌కే షమీమ్, పూర్ణచందర్, మూర్తిరాజు, అజమ్ ఉన్నారు.

మంత్రిని కలిసిన హనుమకొండ కలెక్టర్

హనుమకొండ, జూన్ 16: హనుమకొండ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కలెక్టర్ స్నేహా శబరీష్ రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం హనుమకొండలోని ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో కలిసి కలెక్టర్ మంత్రికి పూలమొక్క అందజేశారు. మంత్రి కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు జిల్లా అభివృద్ధి తదితర విషయాలపై కొంత సేపు చర్చించారు. కాగా, నూతన కలెక్టర్‌ను వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి కలెక్టరేట్‌లోని చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పూలమొక్కను అందజేశారు. జిల్లా యువజన, క్రీడా అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ నూతన కలెక్టర్‌ను స్నేహ శబరీష్‌ను కలెక్టరేట్‌లోని చాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. డీటీ విజయలక్ష్మి ఉన్నారు.

ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ

హసన్‌పర్తి/ఆత్మకూరు, జూన్ 16: మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం భూమిపూజ చేశారు. ఎంపీడీవో కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు. కాగా ఆత్మకూరు మండల కేంద్రంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్ సోమవారం భూమి పూజ చేశారు. కొబ్బరి కాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. పీఏసీఎస్ డైరెక్టర్ జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కౌన్సిల్ హాల్ నవీకరణ పనుల్లో వేగం పెంచాలి

వరంగల్, జూన్ 16 : కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ నవీకరణ పనులను వేగంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. సోమవారం కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆమె కౌన్సిల్ హాల్ పునరుద్ధరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కౌన్సిల్ హాల్ నవీకరణ పనులు తుది దశకు చేరిన తరుణంలో ప్రత్యేక దృష్టితో పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈఈలు రవికుమార్, మాధవీలత, డీఈలు రాజ్‌కుమార్, కార్తీక్‌రెడ్డి, ఏఈలు రాగి శ్